ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
సోమవారం । 1 । జులై । 2024
పేజీలు: 7

# నేడు డిసిసిబి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం



మునుగోడు జూన్30(ప్రజాజ్యోతి): నేడు నల్గొండ జిల్లా వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న కుంభం శ్రీనివాస్ రెడ్డి.పద్నాలుగు మంది సభ్యులపై అవిశ్వాస తీర్మానం నెగ్గి అందరి మన్ననలు పొందిన శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.మునుగోడు నియోజకవర్గ ప్రాంత కాంగ్రెస్ నేతలు తను చైర్మన్ గా ఎన్నికైనందుకు రైతులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# కటికనేని లక్ష్మణ్ రావు సేవలు చిరస్మరణీయం

## శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి
## దేవరకొండ ఎంఎల్ ఏ బాలు నాయక్



పెద్ద అడిశర్లపల్లి,జూన్ 30 (ప్రజాజ్యోతి )పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానని దైర్యమిచ్చే నాయకుడు. ప్రజాసమస్యల పట్ల తనదైన శైలిలో పేదల అవసరాలకూ భూదానం చేసిన మహానాయకుడు నలభై సంవ్సరాల క్రితమే జీవితాన్ని త్యాగం చేసిన స్వార్థం లేని మహామనిషి అలుపెరుగని పోరాటం చేసి పి.ఏ.పల్లి మండలాన్ని అభి వృద్ధి పథంలో నడిపిన గొప్పనాయకుడు. ఈయన జయంతి సందర్బంగా పి.ఏ.పల్లి మండలం అంగడిపేట క్రాస్ రోడ్డులో కటికనేని లక్ష్మణరావు విగ్ర హాన్ని ఆవిష్కరించారు. ఆయన విగ్రహానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుకేందర్ రెడ్డి, మాజీ మంత్రి మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయకు విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మణరావు సేవలు చిరాస్మరణీ యం అని అన్నారు పీఏపల్లి గుడిపల్లి మండలాలకు ఆయన చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. తన దగ్గరికి వచ్చేవారి లో కదు పేదవాళ్ళకే ప్రాధాన్యత ఇచ్చేవారు. అత్యంత నిబద్ధత నిజాయితీగా

..మిగతా 2లో

# ఆదమరిస్తే....అంతే

## ఇంటి ముందు గుమ్మానికి ఎదురుగా ట్రాన్స్‌ఫార్మర్
## వర్షాకాలంలో పొంచి ఉన్న ప్రమాదం
## భయాందోళనలో
## పుల్లూరు ఎల్లయ్య.. సుశీల కుటుంబం

తుంగతుర్తి జూన్ 30 (ప్రజా జ్యోతి) : అసలే వర్షాకాలం.. ఇంటి ముందు కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్, ఇనుప విద్యుత్ స్తంభాలు,అప్పుడప్పుడు మెరుపులు, మంటలు.. ఇంటిపై నుంచే వేలాడే విద్యుత్ తీగలు..ఇలా.. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. దీంతో ఆ కుటుంబం భయం..భయంతో కాలం వెళ్లదీస్తున్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ కొత్త ఎస్సీ కాలనీలో పుల్లూరు ఎల్లయ్య, సుశీల ఇంటిముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో నిత్యం సతమతమవుతూ ప్రాణాలను చేతిలో గడుపుతున్నారు. ఇంటిముందు ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో వర్షాకాలం వస్తే ఎప్పుడు ఏమవుతుందోనని భయంతో కాలం వెలదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మా పిల్లలు ఇంటిముందు ఆడుకునే సమయంలో చాలాసార్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో నిప్పు రవ్వలు పడిపోయాయని వాపోయారు. ఇది నా కుటుంబానికి భద్రత సమస్య అని, విద్యుత్ అధికారులు స్పందించి సాంకేతికంగా అనువైన ప్రదేశాన్ని చూసి అక్కడికి ట్రాన్స్ఫార్మర్ ను బదిలీ చేయాలని వేడుకుంటున్నారు.







# మునుగోడు సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కసరత్తు

## మునుగోడు సస్యశ్యామలమే లక్ష్యంగా ముందుకు
## శివన్నగూడెం, కిష్టరాయునిపల్లి ప్రాజెక్టుల పరిశీలన రివ్యూలు
## రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో వరుస సమీక్షలు
## పరిహారం అందని ఇండ్లు, భూములకు రీవాల్యుయేషన్ చేయాలని ఆదేశం
## మునుగోడు ప్రజలలో ఆశలు కల్పిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్షలు





సంస్థాన్ నారాయణపురం, జూన్ 30, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గాన్ని సాగు తాగు నీటితో సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ కసరత్తులు ప్రారంభించారు. అందుకోసం పట్టుదలతో పని ప్రారంభించారు. కృష్ణ, గోదావరి జలాలను మునుగోడు నియోజకవర్గానికి రప్పించడానికి ఇంజనీరింగ్ అధికారులతో గతంలోనే సమీక్షలు చేశారు. ఎంతటి కరువు పరిస్థితులు ఏర్పడినా నియోజకవర్గంలో సాగు, తాగునీటికి ఇబ్బందులు రాకుండా శాశ్వత చర్యలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. తాజాగా మునుగోడు నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ఎమ్మెల్యే

..మిగతా 2లో

# కటికనేని లక్ష్మణ్ రావు సేవలు చిరస్మరణీయం

మొదటి పేజీ తరువాయి...

న్యాయం వైపు ఉండడంతో అత్యంత ప్రజాదరణ పొంది దేవరకొండ నియోజకవర్గంలో ప్రాంతంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. గతంలో దేవరకొండ మార్కెట్ చైర్మన్ పీఏ పల్లి మొదటి తొలి మండల అధ్యక్షుడిగా గణపురం సర్పంచిగా రాష్ట్ర విద్యుత్ శాఖ నెంబర్ గా దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జిగా జలసాధన సమితి ఉద్యమ నాయకుడిగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో పి.ఏ పల్లి ఎంపిపి వంగాల ప్రతాప్ రెడ్డి, కటికనేని మాధవ రావు, గ్రామస్తులు తోటకూర పరమేష్ పి. ఏ.పల్లి ఉమ్మడి మండల ప్రజాప్రతినిధులు ప్రజలు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు



# మా పెండింగ్ బిల్లులు ఇప్పించండి

**రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్‌కు వినతి పత్రం**

**రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**

సంస్థాన్ నారాయణపురం, జూన్ 30, (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీలలో తమకు రావలసిన పెండింగ్ బిల్లులను ఇప్పించాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ గవర్నర్ రాధాకృష్ణన్‌ను కోరారు. ఆదివారం సర్పంచ్ల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం తమ సొంత నిధులను వెచ్చించామన్నారు. అనేకమంది సర్పంచులు అప్పులు చేసి గ్రామాలలో సిసి రోడ్లు మురుగు కాలువలు పంచాయతీ భవనాలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం బిల్లులను చెల్లించలేదన్నారు. నూతన ప్రభుత్వంలో తమకు రావలసిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని ముఖ్యమంత్రి నుంచి కలెక్టర్ వరకు అందరినీ కలిసి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని మీరైనా ప్రభుత్వం చేత మాకు రావలసిన బిల్లులను ఇప్పించాలని గవర్నర్ రాధాకృష్ణన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు సుభాష్ గౌడ్, గణేష్, సముద్రాల రమేష్, రాజేందర్, లక్ష్మారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కసరత్తు

మొదటి పేజీ తరువాయి...

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జోరు పెంచారు. ప్రాజెక్టులను పరిశీలించి ముంపు బాధితులతో మాట్లాడారు. అందుకనుగుణంగా రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో రెండు రోజులుగా మునుగోడు క్యాంప్ కార్యాలయంలో వరుస సమీక్షలు నిర్వహించారు. ప్రాజెక్టుల పరిధిలోని ముంపు రైతులకు ఇవ్వాల్సిన పరిహారంపై అధికారులతో సమీక్షలు జరిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల పూర్తికి అవకాశం లభించిందని మునుగోడు నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమ కళలు నిజమవుతాయని ఎదురుచూస్తున్నారు. అందుకు అనుగుణంగానే అధికారపక్షంలో ఉన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన పలుకుబడితో మునుగోడు నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న శివన్న గూడెం, కిష్టరాయన్ పల్లి ప్రాజెక్టులు, చిన్న నీటి వరులైన శేషలేటి వాగు, వెల్మకన్నె ఫీడర్ ఛానల్ పైన, నియోజకవర్గంలోని చెరువుకుంటలన్నీ నీటితో కలకల లాడడానికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎప్పటినుంచో పెండింగ్లో ఉన్న ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు పూర్తికి రాష్ట్ర ప్రభుత్వమే ఇటీవల సమీక్ష నిర్వహించి పూర్తి చేయడానికి కసరత్తు ప్రారంభించింది. అందుకు అనుగుణంగా రాష్ట్ర మంత్రి మంత్రివర్గంలో సమీక్షలు చేసి ప్రాజెక్టు పూర్తికి ఆదేశాలు జారీ చేశారు. ఇక నియోజకవర్గంలోని చెరువు కుంటలన్నీ కూడా కృష్ణా, గోదావరి నీటితో పాటు, వర్షపు నీటితో నింపడానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భారీ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. వర్షపు నీరు వృధా పోకుండా చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. ఎంతటి కరువు వచ్చిన మునుగోడు నియోజకవర్గంలోని చెరువుకుంటలలో తాగు సాగునీటికి అవసరమైన నీరు ఎల్లప్పుడూ ఉండేలా చర్యలు చేపడుతున్నారు. అందుకోసం ఒకవైపు కృష్ణ, మరోవైపు గోదావరి జలాలను మునుగోడు నియోజకవర్గంలోకి రప్పించడానికి భారీ ఎత్తున ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

## 9 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన కెసిఆర్

మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలకు ఫ్లోరైడ్ నీటి బాధను తప్పించడం, సాగునీటిని







అందించడమే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత తొమ్మిది ఏళ్ల క్రితం శివన్న గూడెం, కిష్టరాయన్ పల్లి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. కుర్చీ వేసుకుని ప్రాజెక్టులను పూర్తి చేస్తానన్న కేసీఆర్ తన మాటను నీటి మూటలుగా మార్చారు. తన ప్రాంతంలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్లతో పూర్తి చేసుకున్నారు తప్ప మునుగోడు ప్రాజెక్టులను పట్టించుకోలేదు. నియోజకవర్గంలో లక్ష ఎకరాలను సాగులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ ప్రాజెక్టుల నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. అరకొర నిధులు కేటాయించడంతో పనులు నత్తనడకన సాగాయి. ప్రాజెక్టుల పరిధిలో భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితులకు పరిహారం చెల్లించడంలో నిర్లక్ష్యం చేశారు. పరిహారం అందక బాధిత రైతులు ఇప్పటికీ ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. పదేళ్లు గడిచేసరికి భూముల ధరలు పెరగడంతో బాధిత రైతు కుటుంబాలు తీవ్రంగా కలత చెందాయి. ప్రాజెక్టులు ప్రారంభించిన సమయంలోనే పరిహారం చెల్లిస్తే ఇతర ప్రాంతాలలో రైతులకు భూమి తక్కువ ధరలకు లభించేదనే విమర్శలు ఉన్నాయి. అటు పరిహారం ఇవ్వక ఇటు ప్రాజెక్టులు పూర్తి చేయక గత ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందనే అపవాదును మూటగట్టుకున్నది. ప్రాజెక్టుల పరిధిలో భూములు కోల్పోయిన రైతులకు ఇతర ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. ముంపు బాధితులకు ఇతర ప్రాంతాల్లో ఇండ్లు నిర్మించి ఇస్తామన్న హామీ కూడా నెరవేరలేదు. భూములు ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇప్పటికీ పరిహారం అందని వారిని ఆదుకుంటామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. పరిహారం అందని బాధితుల భూములకు, ఇండ్లకు మళ్లీ రీ వాల్యుయేషన్ వేయాలని అధికారులను ఆదేశించారు.

## సాగునీటిపై ప్రజలకు పెరుగుతున్న ఆశలు

మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పెండింగ్ ప్రాజెక్టులపై వరుస సమీక్షలు నిర్వహిస్తుండడంతో నియోజకవర్గ ప్రజలలో ఆశలు రేకెత్తున్నాయి. మునుగోడు లో సాగునీటి ప్రాజెక్టులు లేక రైతులు, ఫ్లోరైడ్ నీటితో ప్రజలు తరతరాలుగా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కేవలం వర్షాధారం పైనే ఈ ప్రాంత రైతులు వ్యవసాయం చేస్తూ నష్టాల పాలవుతున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనైనా తమకు సాగునీరు అందుతుందని ఆశపడ్డ ప్రజలకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశలని మిగిలించిందనే విమర్శలు బలంగా ఉన్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా రైతుల ఆశలు మారిపోయాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, మునుగోడు లోను అధికార పక్షానికి చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలవడంతో ఇక్కడి ప్రజలలో సాగునీటి ప్రాజెక్టులపై ఆశలు కలుగుతున్నాయి. పెండింగ్ ప్రాజెక్టులపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వరుస సమీక్షలు చేస్తుండడంతో త్వరలోనే పనులు మళ్లీ ప్రారంభమవుతాయని, తమ భూములకు సాగునీరు లభిస్తుందని ఆశలతో ఎదురుచూస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు పారదర్శకతతో విధులు నిర్వహించాలి : డిప్యూటీ సిఇవో శర్మ

గరిడేపల్లి జూన్ 30 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు పారదర్శకతతో పాటు ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేసి రాణించాలని సూర్యాపేట జిల్లా పరిషత్ డిప్యూటి సిఇవో డిఎస్పి శర్మ అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ఎంపిడివోగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఎంపిడివో వనజను ఆదివారం సన్మానోత్సవ సభ నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆధ్యక్షతన జరిగిన ఈ సన్మానసభలో ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ,పదవి విరమణ అనేది సర్వ సాధారణమన్నారు. అధికారులు తమ విధులను అందరి సహకారంతో నిర్వహించిన చోట అందరి గుర్తింపు పొందుతారని తెలిపారు.అధికారులు కార్యాలయంలో పనిచేసే తోటి అధికారులు,సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేస్తే లక్ష్యసాధన సులభమవుతుందన్నారు. ఎంపిడివో వనజ పదవి విరమణ పొందిన అనంతరం కూడా సమాజసేవలో భాగస్వామ్యులు కావాలని ఆయన ఆకాంక్షంచారు.మాజి జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు ఎంపిడివో వనజ అందించిన సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేయగలిగామని తెలిపారు.సర్పంచులు, ఎంపిటిసిలతో ఎంతో హుందాగా



పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి చేయటంలో భాగస్వామ్యులుగా నిలిచారన్నారు.గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా స్పందించి ఆ సమస్య పరిష్కారం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టే వారని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల అమలు చేయటంలో ఎంతో చిత్తశుద్ధిని ప్రదర్శించి పూర్తి చేసేవారని తెలిపారు.అభివృద్ధి పనుల విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు అలసత్వం ప్రదర్శించకుండా పట్టుదలతో పూర్తిచేయించేవారని తెలిపారు.మొదట పదవి విరమణ పొందిన కన్మంతరెడ్డి వనజ దంపతులను పూలమాలలతో శాలువలతో ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెన్పహాడ్ మాజి ఎంపిపి భుజంగరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం ఆంజన్ రెడ్డి,మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసెడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, ఎంపిటిసిలు బాల్దూరి సందీప్, పరమేష్, చాంద్ మియా, వెంకటరెడ్డి,హుజుర్నగర్ ఎంపిడివో లావణ్య,మండల విద్యాధికారి చత్రునాయక్, ఎంపివో మౌలానా, సూపరెంట్ అబ్దుల్ సుఖాని,ఏపివో సురేష్,ఈసి సుజాత, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియంతృత్వంపై నెగ్గిన అవిశ్వసం చైర్మన్‌గా కోరే వీరయ్య ఎన్నిక



రాజాపేట, జూన్ 30(ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని రేణికుంట ఆదివారం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు మరియు డైరెక్టర్ల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది. అధ్యక్షునిగా కోర వీరయ్య నూతన డైరెక్టర్లుగా రాంగళ్ళ బాల్ రాజు,కోరే కృష్ణ లను ఎన్నుకోవడం జరిగింది .గత 20 సంవత్సరాలుగా అధ్యక్షులుగా ఉన్న చింతలపూరి వెంకట్రామిరెడ్డి నియంతృత్వ వైఖరి తో ఈ సంవత్సరం కూడా అతనినే చైర్మన్ గా నియమించాలని చెప్పి బైల బుక్స్, మినిట్స్ బుక్స్, రికార్డ్స్ బుక్స్ తీసుకురాకుండా ఎలక్షన్ నిర్వహించాలని చూడడంతో సభ్యులు అతనిని వ్యతిరేకించి బుక్స్ తీసుకొస్తేనే ఎన్నిక నిర్వహించాలని. వ్యతిరేకించడంతో అక్కడి నుండి వెళ్ళిపోతూ మీరేం చేసుకుంటారో చేసుకోండి నేను మాత్రం బుక్స్ ఇవ్వను అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయారు ఆయన వైఖరి నచ్చని సభ్యులు మరియు డైరెక్టర్లు అతనిపై అవిశ్వాసం పెట్టి మెజారిటీ ఓటు కలిగిన సభ్యుల తీర్మానంతో వారిని తొలగించి నూతన డైరెక్టర్లు మరియు అధ్యక్షుని ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెజారిటీ సభ్యులు మరియు డైరెక్టర్లు కోరే వీరయ్య గారిని నూతన చైర్మన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతనంగా ఎన్నిక చేయబడిన చైర్మన్ గారిని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నాగేష్ కుమార్ మరియు నాయకులు బూరుగు నర్సిరెడ్డి, నాగపురి భాస్కర్, కొక్కొండ సిద్దులు, కోరే మల్లయ్య, బుడిగే నరసయ్య, కుమార్ స్వామి సన్మానించారు . ఈ కార్యక్రమంలో పాల సెంటర్ పాలకవర్గం సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేసిన జిల్లా పరిషత్ చైర్మన్

భువనగిరి,రూరల్ జూన్ 30(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మండల అనంతరం, తిమ్మాపురం వడపర్తి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన,కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్, ఎలిమినేటి సందీప్ రెడ్డి బి ఆర్ ఎస్,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,ఈసందర్భంగా వారు మాట్లాడుతు అనంతారం గ్రామంలో జెడ్పి ఫండ్ నుండి 9,50,000,రూపాయలు తో హనుమపురం కల్వర్టు రిపైర్ కొరకు మరియు అలాగే 4,45,000 రూపాయలు జడ్పిటిసి,ఫండ్ నుండి బీరప్ప గుడి వద్ద సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో జెడ్పి టీసి సుబ్బురు బీరు మల్లయ్య ఎంపీటీసీ సభ్యులు సామల వెంకటేష్ పిఎసిఎస్ డైరెక్టర్ ఎడ్ల సత్తి రెడ్డి,మాజీ సర్పంచ్ చిందం, మల్లికార్జున్, పిఎసిఎస్ డైరెక్టర్ గుమ్మడి సురేందర్ రెడ్డి కుత్తాడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## రఘునాథపురం మదర్ డైరీ నూతన చైర్మన్ వడ్లకొండ రమేష్ సన్మానించిన, ఎమ్మెల్యే బిర్లా

రాజాపేట,జూన్ 30 (ప్రజా జ్యోతి)రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలోని పాల సెంటర్ నూతన చైర్మన్ ఎన్నికైనటువంటి వడ్లకొండ రమేష్ ఆదివారం ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఘనంగా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు , కొత్తగా ఎన్నికైనటువంటి పాల సెంటర్ డైరెక్టర్లుకి శు భాకాంక్షలు తెల్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు యం.పి.పి. గంధమల్ల అశోక్ యం.పి.టి.సి బుడిగేరేణుక, మాజీసర్పంచ్ గడిపల్లి శ్రవణ్ కుమార్ , రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నేమిల మహేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకుడు నెమిల కెదారి గౌడ్,గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్ ,బళ్లా యదేశ్, యూత్ మండల అధ్యక్షుడు ఇంజ నరేష్ , ఓ.బి.సి. మండల అధ్యక్షుడు బొంతసుధాకర్, కలకుంట్ల సంపత్ , పాండవుల బస్వరాజు, రసామల్ల శ్రీశేలం, చేర్యాల నాగయ్య, బీదని నరేందర్ ,గోలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ ఐడి కార్డ్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం ముఖ్య అతిథి పట్టణ సిఐ రాము

కోదాడ టౌన్ జూన్ 30 ( ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఇటీవల కాలంలో కోదాడ మొబైల్ టెక్నీషియన్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బాబా మొబైల్స్. షరీఫ్ బాబా ప్రతి ఒక్క మొబైల్ టెక్నీషియన్ కి ఐడి కార్డు ఉండాలనే దృఢ సంకల్పంతో ప్రతి ఒక్క మొబైల్ టెక్నీషియన్ కి మొబైల్ యూనియన్ తరపున ఐడి కార్డులు ఏర్పాటు చేసి ఈ యొక్క ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ టౌన్ సిఐ రాము గారిని ఆహ్వానించారు మరియు కొంతమంది ప్రజా ప్రతినిధులను కూడా ఆహ్వానించారు సిఐ గారికి స్వాగతం పలుకుతూ పుష్ప గుచ్ఛమిచ్చి సాల్వాల్తో సత్కరించారుఇందులో భాగంగా కోదాడ సిఐ రాము గారి చేతుల మీదుగా ప్రతి ఒక్క మొబైల్ టెక్నీషియన్ ఐడి కార్డులు తీసుకోవడం జరిగినది కోదాడ టౌన్ సిఐ మాట్లాడుతూ. కోదాడ పట్టణంలో ఉన్నటువంటి మొబైల్ షాపులు యూనియన్ వారు నన్ను ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉంది మీ దగ్గరికి వస్తున్నటువంటి మొబైల్ రిపేర్ కస్టమర్ల దగ్గర ప్రూఫ్స్ ఆధార్ కార్డ్ లేదా ఓటర్ ఐడి కార్డు ప్రూఫ్ తీసుకొని రిపేర్ చేయగలరు. ఎందుకంటే కొంతమంది తాగుడికి బానిసై ఫోన్లు దొంగతనాలు చేయటమే లక్ష్యంగా పెట్టుకొని



దొంగతనాలు చేస్తూ వారి జీవితాన్ని కొనసాగిస్తున్నారు. అందుకని కోదాడ మొబైల్ షాప్ వారు షాపులలో సీసీ కెమెరాలు మరియు దొంగతనాలు చేసేటటువంటి వ్యక్తులని గమనించగలరని మీ మొబైల్ టెక్నీషియన్ యూనియన్ కి ఐడి కార్డులు నా చేతుల మీదుగా ఇవ్వడం నాకు చాలా ఆనందదాయకంగా ఉందని ఇలా ఐడి కార్డులు తయారు చేసుకొని మీ మొబైల్ యూనియన్ కి మంచి పేరు తీసుకురావాల్సిందిగా కోరుకుంటున్నాను, అని ఆయన తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు మొబైల్ టెక్నీషియన్ యూనియన్ షరీఫ్ బాబా అజ్జు నజీర్ సుచిత్ర చారి మరియు టెక్నీషియన్ యూత్ జనరేషన్ టెక్నీషియన్స్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్




కొండ మల్లేపల్లి జూన్ 30 ప్రజా జ్యోతి: ఆర్టీసీ డ్రైవర్ వాంకుడోతు సత్తయ్య పదవి విరమణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమని ఆయన అన్నారు. భవిష్యత్తులో సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దసరా నాయక్,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసిరామ్ నాయక్,రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు



చిలుకూరు జూన్ 30 (ప్రజా జ్యోతి):చిలుకూరు మండల కేంద్రంలోని పురాతన వీరాంజనేయ స్వామి దేవాలయం పున ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాన్ని పూలమాలతో అలంకరించి ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కోదాడ నియోజకవర్గ సేవాలాల్ సేన అధ్యక్షుడు బానోత్ శంకర్ నాయక్

### సేవాలాల్ సేన వ్యవస్థాపకుడు శ్రీ భూక్య సంజీవ నాయక్

కోదాడ టౌన్ జూన్ 30 (ప్రజా జ్యోతి): సేవాలాల్ సేన స్టేట్ కన్వీనర్ శ్రీ మాలోతు సైదా నాయక్ గారి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సేవలాల్ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బానోతు శంకర్ నాయక్ ని కోదాడ నియోజకవర్గ సేవలాల్ సేన కార్మిక అధ్యక్షుడిగా బానోతు శంకర్ నాయక్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రతి గిరిజన ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల కోసం పోరాడుతానని ప్రతి గిరిజన ప్రజలకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు





## ఘనంగా పాశం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి జూన్ 30( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూది మెట్ల సత్తయ్య యాదవ్, పుల్లెంల అచ్చాలు గౌడ్, సట్టుసత్తయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుబత్తుల ఉషయ్య, జేరిపోతుల భరత్ గౌడ్, వేముల నరసింహ, వడ్డే భూపాల్ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సేవాలాల్ యూత్ అధ్యక్షుడి గా భూక్యా బాలు నాయక్

మఠంపల్లి జూన్ 30 ప్రజా జ్యోతి: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం లాలీతండా కు చెందిన భూక్యా బాలు నాయక్ జిల్లా సేవాలాల్ యూత్ అధ్యక్షులు గా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం కోదాడ లో జరిగిన విస్తృత సమావేశంలో సేవాలాల్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ ఆదేశాల మేరకు రాష్ట్ర కన్వీనర్ మాలోతు సైదా నాయక్ సేవాలాల్ జిల్లా యూత్ అధ్యక్షులుగా నియామకం చేసి ఉత్తర్వులు జారీ చేశారు.ఈసందర్బంగా బాలు నాయక్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో మూడవ సారి యూత్ అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర నాయకులకు ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా లంబాడి జాతి అభివృద్ధి కృషి చేస్తానని చెప్పారు.






# వర్షాలు వేళ విద్యుత్ మరమ్మతులకు సహకరించాలి

### పట్టణ విద్యుత్ ఏఈ మల్లెల శ్రీనివాస్



కోదాడ టౌన్ జూన్ 30 (ప్రజా జ్యోతి): గాలి దుమ్ములు, వర్షాలకు శనివారం రాత్రి 10 గంటలకు బాలాజీ నగర్ లో లెవెన్ కె.వి ఫీడర్ బ్రేక్ డౌన్ కావడంతో, మరమ్మతుల కారణంగా విద్యుత్ కు అంతరాయం కలిగిందని, ఆ సమయంలో పట్టణానికి చెందిన ఓర్సు వేలంగి రాజుకు ఇదే విషయం చెప్పామని పట్టణ విద్యుత్ శ్రీనివాస్ అన్నారు. రాత్రి 12 గంటల వరకు మరమ్మతులు నిర్వహించి విద్యుత్ సరఫరా చేసి, అనంతరం ఓర్స్ వేలంగి రాజు ఇంటికి వెళ్లి కలిసినట్లు ఆయన తెలిపారు. మిగతా విద్యుత్ పెండింగ్ పనులు చేయడానికి ఆదివారం ఉదయం 11 గంటల 40 నిమిషాల నుంచి 12 గంటల 2 నిమిషాల వ్యవధిలోనే విద్యుత్ నిలిపివేశామన్నారు. విద్యుత్ శాఖ వారు కావాలనే విద్యుత్ కు అంతరాయం కలిగిస్తున్నారని ఓర్స్ వేలంగి రాజు మళ్లీ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం, తప్పుడు ఆరోపణలను చేయడం లాంటివి ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. వర్షాలకు స్తంభాలు తడిసినా విద్యుత్ సిబ్బంది స్తంభాల పైకి ఎక్కి మరమ్మతులు చేస్తున్నారని, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలుగుతున్న విద్యుత్ అంతరాయాన్ని వినియోగదారులు అర్థం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఐఎన్టియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉగ్గపల్లి రమేష్ నియామకం




నాంపల్లి,జూన్, 30 (ప్రజా జ్యోతి): మండలంలోని (ఫకీర్ పురం) పులికుంట్ల గ్రామానికి చెందిన ఉగ్గపల్లి రమేష్ యాదవ్ ఐఎన్టియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియామకమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కుల కొరకు జిల్లాలో ఐఎన్టియుసి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.అదేవిధంగా తన నియామకానికి సహకరించిన జాతీయ ఐఎన్టీయూసి అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారోజు సైదాచారి, నియోజకవర్గ అధ్యక్షులు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కుర్రారం పాల చైర్మన్‌గా పెంటపర్తి రాజిరెడ్డి ఎన్నిక



రాజాపేట, జూన్ 30 (ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని కుర్రారం పాల సొసైటీ చైర్మన్ గా ఆదివారం పెంటపర్తి రాజిరెడ్డి ఎనమిధవ సారి ఎన్నికైన సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.చైర్మన్, కార్య వర్గ సభ్యులకి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. గ్రామ పాల సొసైటీ ని అభివృద్ధి పదం లో రైతులకు అండగా ఉంటూ పదవిలో కొనసాగుతూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని పాండవుల బసవయ్య గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## రైతు భరోసాను వెంటనే రైతు ఖాతాల్లో జమ చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి


హాలియా,జూన్30( ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసాను వెంటనే జమ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హాలియా సిపిఎం పార్టీ కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి మండల కార్యదర్శుల జిల్లా కమిటీల సభ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు భరోసాను ఎకరాకు రూ 5 వేల నుండి రూ 7500 వరకు అధికారంలోకి రాగానే పెంచి రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు.వెంటనే రైతు భరోసా పై విధివిధానాలు ప్రకటించి రైతు ఖాతాల్లో జమ చేయాలని కోరారు.వ్యవసాయ ఋతువు ప్రారంభం కావడంతో విత్తనాలు ఎరువులు కూలీలు దుక్కి దున్నడానికి ఇతర వ్యవసాయ పనులకు రైతులు డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్న విత్తనాలు ఎరువులు సకాలంలో అందడం లేదని వాపోయారు. రైతులకు ఎన్నికల వాగ్దానం ప్రకారం రెండు లక్షల ఋణమాఫీని వెంటనే చేసి కొత్తగా వ్యవసాయ ఋణాలు ఇవ్వాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే ప్రజా సంపదైన బొగ్గు గనులను వేలం వేయడం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడమేనని వెంటనే బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు.వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి జూలై 8న నిడమనూర్ మండల కేంద్రంలో సాగర్ నియోజకవర్గం సాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తునట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూన్ రెడ్డి నాగిరెడ్డి సిహెచ్ లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, అవుత సైదయ్య,మండల కార్యదర్శులు దుబ్బ రామచంద్రయ్య,దైద శ్రీను,మండల నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, వేముల కొండ పుల్లయ్య,జె.రవి నాయక్,పి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన వారిని ఆదుకోవాలి



మునగాల జూన్ 30 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని బరాకతిగూడెం గ్రామ శివారులో ఈ నెల 13న జరిగిన రోడ్డు ప్రమాదంలో సూర్యాపేటకు చెందిన అడిగేలా వినీషా రెడ్డి, అడిదెల సతీష్ రెడ్డిలు తీవ్రంగా గాయపడి వినీషా రెడ్డి కాలు కోల్పోగా, ఆనాటి నుండి సతీష్ రెడ్డి, కోమాలో ఉన్నారు. అసలే నిరుపేద కుటుంబం అయినా తన తండ్రి అడిదెల రామచంద్రారెడ్డి అక్కడ ,ఇక్కడ అప్పుచేసి 15 లక్షలు రూపాయలు తో వైద్యం చేయించారు. అయినా వారి పరిస్థితి మెరుగుపరకపోవడంతో ప్రమాదం చేసిన వ్యక్తిని అడగగా నేను డ్రైవర్ని మాత్రమేనని ఏదైనా ఉంటే ఓనర్ ని అడగాలని అనడంతో ఓనర్ ని అడగగా ఓనర్, లీజుకు తీసుకున్న వ్యక్తి ,డ్రైవర్ తో కలిపి లక్ష రూపాయలు ఇస్తామని అన్నారు. వారి పరిస్థితి విషమంగా ఉండడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ల సహకారంతో 15 లక్షల రూపాయలు సహాయ నిధి నుండి ఇవ్వాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సూర్యాపేట జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కందుల వీరబాబు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు గోకుల శేఖర్ రెడ్డి మునగాల మండల అధ్యక్షుడు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి సెంట్రల్ రోటరీ క్లబ్ అధ్యక్షులుగా ఎండీ హనీఫ్ మెమన్



భువనగిరి,జూన్ 30 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి సెంట్రల్ క్లబ్ అధ్యక్షులు గా ఎండీ హనీఫ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు క్లబ్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన,అధ్యక్షులు హనీఫ్ మెమన్ మాట్లాడుతూ నేను గత కొద్ది సంవత్సరాలనుండి రోటరీ క్లబ్ ద్వారా పేద ప్రజలను ఆదుకోవడం జరిగిందని,నేను చేసిన సేవలను గుర్తించి నన్ను అధ్యక్షులు గా ఎకగ్రీవంగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో పేద ప్రజలకు మరిన్ని ఉచిత సేవలు అందిస్తానని అన్నారు.

# 20వేల మందికి ఉపాధ్యాయులకు పదోన్నతిపై హర్షం

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మిర్యాలగూడ, జూన్ 30,( ప్రజా జ్యోతి ) : దశాబ్దకాలం నిరీక్షణకు తెరపడింది.పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించడంతో ఉపాద్యాయులు ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కమిటి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేలాది మందికి పదోన్నతులు కల్పించడం హర్షణీయమన్నారు.2015 నుండి ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించకపోవడంతో వేలాది మంది పదోన్నతులు రాకుండానే ఉద్యోగ విరమణ పొందడం జరిగిందన్నారు.1800 మంది స్కూల్ అసిస్టెంట్ లకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పదోన్నతి కల్పించగా,10500 మంది లాంగ్వేజ్ పండిత్ లు, వ్యాయామ ఉపాధ్యాయులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి కల్పించారని చెప్పారు.మరో 10000 మంది ఎస్జిటీ లకు స్కూల్ అసిస్టెంట్, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా వివిధ సబ్జెక్ట్ లలో పదోన్నతి కల్పించడం చారిత్రాత్మమైనదని అన్నారు.ఉపాధ్యాయులకు రావాల్సిన ఫీఆర్సీ బకాయిలు ముఖ్యమంత్రి ఒకేసారి చెల్లించారన్నారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావల్సిన 5డిఏ మంజూరు చేయాలని, పీఆర్సీ అమలు పరచాలని కోరారు.ప్రతి ఆవాసాల్లో పాఠశాల వుండాలని చెప్పడంతో పాటు ఒక ఉపాధ్యాయుడు వుండాలని చెప్పడం విద్యాశాఖ పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

గత ప్రభుత్వంలో నిరాదరణకు గురైన విద్యాశాఖను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గుగులోత్ గోపి నాయక్, మక్ల నాయక్,వెంకన్న నాయక్, రవీందర్ నాయక్,శ్రీను నాయక్, సక్రునాయక్, తులిసిరామ్, మోతీలాల్,అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో జానకి రాముడు పదవి విరమణ

## ఘనంగా సన్మానించిన కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు

మఠంపల్లి జూన్ 30 ప్రజాజ్యోతి :మఠంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పదవీ విరమణ చేయుచున్న మామిడి జానకి రాములు ఎంపీడీవోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం తరఫునుండి మండల పరిషత్ అధ్యక్షురాలు ఎంపిటీసీలు ఇంచార్జ్ ఎంపీడీవో కార్యదర్శులు ఏపీవో ఏపీఎం ఉపాధి హామీ సిబ్బంది ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడివో ఆంజనేయులు,ఏపీఓ ఉమా,ఏపిఎం సౌజన్య,ఈసీ సందీప్,టిఏలు బుంగయ్య,నరసింహ,కార్యదర్శులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సుధాకర్,సైదులు,ఉమా,జ్యోతి నారమ్మ నరేష్, మహేష్, ప్రవీణ్,చంద్రశేఖర్ చంటి,శ్రీకాంత్ రెడ్డి,మట్టయ్య,ఉమాదేవి, మంత్రి సిసి వెంకటరెడ్డి,ధర్మయ్య పాల్గొన్నారు.





# యాద్గార్ పల్లి ఆలయాలలో మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, జూన్ 30,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని యాద్గారిపల్లి శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి, పర్వత వర్ధిని సమేత శ్రీ అగస్తీశ్వర స్వామి దేవాలయాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాల సప్తమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆలయాల వద్దకు చేరుకున్న భాస్కర్ రావుకు ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. పూజారులు వారికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, ఫాక్స్ చైర్మన్బాదూరి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ దుండిగాల యాదమ్మ శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీ జెట్టి లింగయ్య, చిమట ఆంజనేయులు, ఇరుగు దిండ్లవెంకన్న,నాగేందర్, రవి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# అండర్ 17,15 బ్యాట్మెంటన్ సెలక్షన్లో కోదాడ ప్రభంజనం



కోదాడ టౌన్ జూన్ 30 ( ప్రజా జ్యోతి): కోదాడ,జూన్ 30: ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ ఇండోర్ స్టేడియం కోదాడలో కోచింగ్ పొందుతున్న క్రీడాకారులు మిర్యాలగూడలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో ఎం అభిరామ్ వర్మ అండర్ 17 లో విన్నర్ గా,ఎన్ అభిరామ్ అండర్ 17 లో రన్నర్ గా,ఏ సంతోష్,గౌతమ్ లు అండర్ 15 విభాగంలో డబుల్స్ విన్నర్ గా,ఏ సంతోష్ అండర్ 15 సింగిల్స్ లో రన్నర్ గా నిలిచారని సూర్యాపేట జిల్లా బ్యాట్మెంటన్ సెక్రటరీ తోట రంగారావు కోచ్ కాజా జలీల్ లు తెలిపారు.ఈ క్రీడాకారులు జులై 14 నుండి 17 వరకు మెదక్ లో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ 15 బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొంటారు.అదేవిధంగా అండర్ 17 విభాగంలో 23 నుండి 26 వరకు రాష్ట్రస్థాయి వరంగల్ లో జరగనున్న బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొంటారు అని తెలిపారు.గెలుపొందిన క్రీడాకారులను వీరేంద్ర వర్మ,కోచ్ నిసార్,ఫాజిల్ తదితరులు అభినందించారు.

# బిర్లా ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలంటూ పూలు, పండ్ల వ్యాపారస్తుల ర్యాలీ

## రహదారిపై ర్యాలీ నిర్వహిస్తున్న తోపుడుబండ్ల వ్యాపారస్తులు



ఆలేరు, జూన్ 30(ప్రజాజ్యోతి): త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలంటూ ఆదివారం ఆలేరు పట్టణమునకు చెందిన పూలు, పండ్ల తోపుడు బండ్ల వ్యాపారస్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గానికి చెందిన బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని, అన్ని రంగాలలో వెనుకబడ్డ ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి తప్పక కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ తోపుడుబండ్ల యూనియన్ నాయకులు పట్టణంలోని హైదరాబాద్ వరంగల్ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాజ్, యాట రాము, బరిగే శ్రీనివాస్, కటకం రవి, బొడ్డుల శ్రీను, యాట రమేష్, గాజా బిక్షపతి, లింగాల భూలక్ష్మి, ఎండి కాజా, ఆరే మల్లమ్మ, గోపాలకృష్ణ, యాదగిరి, కాసుల భాస్కర్, ఆరే సందీప్, ఆకుల ఎల్లయ్య, కటకం మల్లేష్ తదితరులు ఉన్నారు.


# రైతు మహాజన సభ సమావేశం

మునగాల జూన్ 30 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలో సొసైటీ వారి ఆధ్వర్యంలో రైతు భరోసా పథకం గురించి రైతుల యొక్క సలహాలు సూచనలు తీసుకొనుట కోసం నేడు మధ్యహ్నం 3-00 గం" లకు సొసైటి ఆఫీసు మునగాల నందు రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతు మహాజన సభ సమావేశం కలదు. కావున సంఘ రైతులు అందరు పాల్గొని మీ సలహాలు సూచనలు ఇవ్వగలరని తెలియజేయుచున్నాము.

# ధూపహాడ్ వాసి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కోశాధికారిగా ఎన్నిక



పెన్ పహాడ్ జూన్ 30(ప్రజా జ్యోతి):మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక ఆదివారం ఓటింగ్ నిర్వహించగా నియోజకవర్గం మొత్తంలో 4%ా%7 మంది ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ కోశాధికారిగా పెన్ పహాడ్ మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన చెరుకుపల్లి నాగార్జున ఘన విజయం సాధించినారు . 240 ఓట్లు చెరుకుపల్లి నాగార్జునకు రావడంతో గెలుపు ధ్రువపత్రాలను పోలింగ్ ఆఫీసర్స్ విజేత కు అందజేసినారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అందరి సలహా మేరకు మనకు ఉన్న సమస్యలను మీ సలహా మేరకు కృషి చేస్తానని నాపై ఉంచిన నమ్మకాన్ని తూచా తప్పకుండా మీ సలహా మేరకు నడుచుకుంటానని చెరుకుపల్లి నాగార్జున అన్నారు.ఎన్నిక అనంతరం అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ కు కోరారు.






# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

సూర్యాపేట, రూరల్ జూన్ 30(ప్రజా జ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని కెనరా బ్యాంక్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్, కార్యదర్శి సట్టు రామకృష్ణ లు అన్నారు. కెనరా బ్యాంక్ ఆఫీసర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రవి కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లింగారెడ్డి ల ఆదేశాల మేరకు డిజీఎస్ రవి కెలోతు, ఆర్ఎస్ విక్రమ్ రాజ్ ల ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట మండల



పరిధిలోని జనగామ క్రాస్ రోడ్డు లో ఉన్న రాజనాయక్ తండా నుండి గాంధీ నగర్ వరకు రోడ్లకు ఇరువైపులా పండ్లు, నీడ మొక్కల సీడ్ బాల్స్ ను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం తప్పనిసరి అన్నారు. పెట్టిన మొక్కలను సంరక్షించేందుకు కృషి చేస్తామన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డిఎం ఫణీంద్ర కుమార్, సీఎం సర్వాణన్, ఎస్ఎం వెంకట రమణ, మేనేజర్ నిరంజన్, వెంగల్ రావ్, బాలాజీ తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా పథకంపై రైతుల సలహాలు

మోతె జూన్ 30( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు బంధు(భరోసా) పథకంపై రైతులు తమ అభిప్రాయం తెలియజేయాలని ప్రాథమిక సహకార సంఘాల డి సి ఓ పద్మ సూచించారు మండల పరిధిలోని సిరికొండ,సర్వారం సహకార సంఘ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆ సంఘ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక జనరల్ బాడీ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు.సింగిల్ విండో బ్యాంక్ ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తున్నామని చెప్పారు.రైతులకు వరి విత్తనలు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.త్వరలో మీ సేవ ద్వారా అన్ని రకాల సేవలు కల్పిస్తున్నామని చెప్పారు.రైతు భరోసా పథకానికి ఎంత భూమికి భరోసా ఎంతివ్వాలని రైతులు తమ అభిప్రాయలు తెలిపారు.ఎక్కువ మంది రైతులు 10 ఎకరాల లోపు వారికి ఇవ్వాలని,గుట్టలు వెంచర్లకు సాగు చేయని భూమికి ఇవ్వొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరికొండ ప్యాక్స్ చైర్మన్ వెంకట్ రెడ్డి,డిసిఎల్వీ కృష్ణ,కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి,ఏ ఓ అరుణ,రెండు బ్యాంకుల సీఈవోలు వెంకట్ రెడ్డి,ఉపేందర్,ఏఈఓ లు కార్తిక్,మౌనిక,ప్రియాంక డైరెక్టర్లు పల్స్ మల్సూర్,బొడుపుల పుల్లయ్య, బ్యాంకుల సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



# గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యం

**సేవాలాల్ సేన రాష్ట్ర కన్వీనర్ సైదా నాయక్**
**మూడో సారి ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా ధరావత్ రవీందర్ నాయక్ ఎన్నికలి**
**జిల్లా పూర్తి కమిటీ ఎన్నిక**
**సంస్కృతీ సాంప్రదాయాలు కాపాడటమే సేవాలాల్ సేన అంతిమ లక్ష్యం :రాష్ట్ర కో కన్వీనర్ హుస్సేన్ నాయక్**




కోదాడ టౌన్ జూన్ 30 (ప్రజా జ్యోతి): గిరిజన జాతి సంక్షేమం, సాంప్రదాయాలను కాపాడటమే సేవాలాల్ సేన అంతిమ లక్ష్యమని రాష్ట్ర కన్వీనర్, కో కన్వీనర్ లు మాలోతు సైదా నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, రాజేష్ నాయక్ అన్నారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా సదస్సు, నూతన జిల్లా కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క గిరిజన బిడ్డ సేవాలాల్ మహారాజ్ ఆశయసాధన కోసం పని చేయాలన్నారు. మన తండాలో మన రాజ్యం రావాలంటే సద్గురు సేవాలాల్ మహారాజ్ బాటలో పయనించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తి హక్కులు గిరిజనులకే దక్కేలా ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాన్నారు.గిరిజన అమరుల స్ఫూర్తితో గిరిజన ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ధరావత్ రవీందర్ నాయక్ (మూడోసారి), జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్యా నాగు నాయక్, ఉపాధ్యక్షులు గా భూక్యా శోభన్, అధికార ప్రతినిధిగా గుగులోతు చందునాయక్, కార్యదర్శిగా రవీందర్ లునావత్, సహాయ కార్యదర్శిగా సక్ర%శీ% లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్, పద్మబాయ్, బాలాజీ నాయక్, బలరాం నాయక్ , శ్రీనివాస్ నాయక్, బాలాజీ నాయక్ ,నాగు నాయక్, రవి నాయక్, జాను నాయక్, రమేష్ నాయక్, వస్రం నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన యువకులు

**30వేలకు పైగా పలురకాల విత్తనాలు చల్లే కార్యక్రమానికి శ్రీకారం**
**యువకుల స్ఫూర్తికి అభినందనల వెల్లువ**





మిర్యాలగూడ, జూన్ 30,( ప్రజాజ్యోతి): అందరి యువకుల్లా కాలాన్ని వృధా చేయకుండా.... కృత్రిమ అడవిని సృష్టించిన "వనజీవి రామయ్య" స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారు ఆ యువకులు.... ఒకే రోజు 30వేలకు పైగా పలురకాల విత్తనాలు చల్లేందుకు శ్రీకారం చుట్టారు.... పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్న వారి ఆలోచనా విధానానికి... ఆచరిస్తున్న తీరుకు పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన అవిరెండ్ల సందీప్ కుమార్ అతని స్నేహితులు కే. విష్ణు, వి. రాజు,వి.పవన్, కే. రాజా, వి రాఘవేంద్ర, పి వినోద్ లు సామాజిక స్పృహతో, పర్యావరణ పరిరక్షణకు ముందుకు వచ్చారు . వేసవికాలంలో సమయాన్ని వృధా చేయకుండా పలు ప్రాంతాలలో గానుగ, మామిడి, క్యాషియో ఫెస్టుల, సుబాబుల్, అల్లో నేరేడు, చింత, వేప, టేకు, పొగడ విత్తనాలను సుమారు 30 వేల పైగా సేకరించారు. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో ఆదివారం మిర్యాలగూడ, అవంతిపురం, చింతపల్లి, గూడూరు తదితర గ్రామాల పరిధిలోని ప్రభుత్వ భూములు, రోడ్లకు ఇరువైపులా గింజలు చల్లారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ చెట్లను నరికి వేయడం వలన, ఆధునిక జీవన విధానంతో ఉష్ణోగ్రతలు నానాటికి పెరిగిపోతున్నాయని, సకాలంలో వర్షాలు పడక వాతావరణ సమతుల్యం లేక అనేక అనర్ధదాయకమైన పరిస్థితులు మార్పు చెందుతూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన వంతుగా ఏదైనా మేలు చేయాలన్న తలంపుతో వనజీవి రామయ్య స్ఫూర్తిగా వేసవి కాలంలో స్నేహితుల సహకారంతో పలు రకాల గింజలు సేకరించే పని మొదలుపెట్టామని తెలిపారు. సేకరించిన గింజలను మట్టి ముద్దులతో సమ్మేళనం చేసి కాళీ ప్రదేశాల్లో జార వేయటం వలన అవి మొక్కలుగా, వృక్షాలుగా రూపాంతరం చందుతాయని, కాస్తయినా వాతావరణ సమతుల్యం నెలకొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నలుగురికి ఆదర్శంగా యువకులు చేసిన పనిని పలువురు అభినందిస్తున్నారు. ముందు ముందు మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రేపాల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రీశైలం**

మునగాల జూన్ 30 (ప్రజా జ్యోతి):జనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపాల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రీశైలం అన్నారు. మండలం లో తాడ్వాయి గ్రామంలో ఆదివారం రేపాల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో విష జ్వరాలు ప్రబలకుండా ఇంటింటా సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీశైలం మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వార్డుల్లో డ్రైనేజీలు, రోడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ మూడు నెలల పాటు ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.జ్వరాలు ప్రధానంగా దోమల ద్వారా ప్రబలుతాయని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని ముఖ్యంగా ఉపయోగంలో లేని పడవేసిన తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరి చిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగుతాయని వాటిని తొలగించాలని అన్నారు. శనివారం రాత్రి దోమల నివారణకు మాలాతీయాన్ ద్రావణంతో ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ వినయ్ కుమార్, వైష్ణవి, జాతీయ కీటక జనీత నివారణ ప్రోగ్రాం సబ్ యూనిట్ ఆఫీసర్లు ఎం సుదర్శన్, షాబుద్ధిన్, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, ఏఎన్ఎంలు సుచరిత, మమత, ఆరోగ్య కేంద్రం ఆశ వర్కర్లు అందరూ , మలేరియా ఫీల్డ్ వర్కర్లు ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.









# డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

## డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్






మునగాల జూన్ 30 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ గ్రామంలోని ప్రధాన రహదారి అయిన ఆర్ అండ్ బి రోడ్డుపై వర్షపు నీరు ఆగడంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రధాన రహదారి అయిన స్థానిక మూడో వార్డులో ఈ రహదారిపై చిన్న వర్షం పడితే చాలు నీరు రోడ్డుపై నిలిచి ఉంటుందని ఊరికి ప్రధానమైన రహదారి కావడం తో ప్రజల రాకపోకలకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చుట్టుపక్కల ఇంట్లో వారు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున వెంటనే ఈ సమస్యను సంబంధిత అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని,అలాగే గ్రామంలో అనేక చోట్ల డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమైంది కావున గ్రామాలలో డ్రైనేజీ ఉన్న ప్రదేశాలలో బీచింగ్ పౌడర్ చల్లాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షం లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో లో పెద్ద ఎత్తున సమస్య ల పరిష్కారానికై ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు మాతంగి తిరపయ్య,ఎర్ర వెంకన్న,మాచర్ల ఉపేందర్, గ్రామ పెద్దలు గండు ఆదినారాయణ,మాచర్ల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 5రోజులక్రితంఖననం చేసిన మహిళ మృతదేహానికి పోస్టుమార్టం

## మహిళ మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యుల ఫిర్యాదు



మిర్యాలగూడ, జూన్ 30,( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో ఐదు రోజుల క్రితం ఖననం చేసిన మహిళ మృతదేహానికి ఆదివారం తహసిల్దార్ హరిబాబు,రూరల్ ఎస్సై కె. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుడు పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అవంతిపురం గ్రామానికి చెందిన శివనేని అరుణ(43) యాద్గార్ పల్లి శివారులోని ఎస్ ఎం ఎస్ 90 ఆగ్రో ఆయిల్స్ కర్మాగారంలో ఏడాదిన్నర కాలంగా బస్తాలు కుట్టే పనికి వెళుతుందని తెలిపారు. కాగా మే 31న తీవ్ర అస్వస్థకు గురై స్పృహ తప్పి పడిపోవడంతో ఆమెను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ కు, అక్కడినుండి నల్లగొండకు ఆస్పత్రులకు తరలించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడక జూన్ 25వ తారీకున అరుణ చనిపోయిందని తెలిపారు. బంధువులు అదేరోజు ఆమె అంత్యక్రియలు పూర్తి చేసి మృతదేహాన్ని ఖననం చేశారు. మృతురాలికి కుమారుడు ఇరువురు కుమార్తెలు ఉన్నారు. కాగా ఈనెల 29న మృతురాలి కుమారుడు ప్రేమ్ కుమార్ ఆరోగ్యంగా ఉండే తమ తల్లి చనిపోవటానికి కర్మాగారంలో ఏదైనా ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేయడం తోపాటు, ఆమెకు సకాలంలో వైద్యం అందించడంలో మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యం వహించారు అంటూ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మృతదేహాన్ని వెలుపలకు తీసి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ కె. నరేష్ కుమార్ తెలిపారు.



# పదవీ విరమణ సహజం

## ఆర్టీసి డ్రైవర్ సత్తయ్యను సన్మానించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్

కొండమల్లేపల్లి, జూన్ 30, ప్రజాజ్యోతి: ప్రభుత్వ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని పదవిలో ఉన్నప్పుడు చేసిన సేవలను పదవి విరమణ పొందిన రోజు గుర్తుకు వస్తుందని సీనియర్ ఆర్టీసీ డ్రైవర్ వాంకుడోతు సత్తయ్య ఆర్టీసి సంస్థకు సేవలను అందించారని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు.ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని,ఆదివారం దేవరకొండ బస్ డిపోలో పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో బాలు నాయక్ పాల్గొని సత్తయ్యను శాలువతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ డిఎం సైదులు , పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, నాయిని మాధవ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ , వారి కుమారులు కోడలు రమేష్ జ్యోతి, కొండల్ దివ్య, కుతూరు అల్లుడు రామావత్ మోత్య నాయక్ కమల తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి



నడిగూడెం ,జూన్ 30 ,ప్రజా జ్యోతి: ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేయాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపి కోరారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా గుడ్ మార్నింగ్ ఫార్మర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఇంటింటికి వెళ్లి అర ఎకరంలో ఎలాంటి రసాయన మందులు వాడకుండా మనకు అందు బాటులో ఉన్న సహజ వనరులతో జీరో బడ్జెట్‌లో వ్యవ సాయం చేయవచన్నారు. దీంతో పాటు కొంత వ్యవసాయ భూమిలో కూరగాయలు కూడా సాగు చేసుకోవాలని ఆయ న ప్రచారంలో రైతులకు వివరించారు. నేల ఆరోగ్యమే పం ట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు.

# దాతృ హృదయం చాటిన సిరిపురం జై భీమ్ సంఘం సభ్యులు



నడిగూడెం, జూన్ 30, (ప్రజాజ్యోతి): సిరిపురం గ్రామంలో ఈనెల 12 వ తారీఖున కడు భీద కుటుంబానికి చెందిన చారు నర్సయ్య అనే వ్యక్తి అకాల మరణం చెందాడు. ఆయనకు కూతురు తప్ప వేరే ఎవరూ లేని దయనీయ పరిస్థితి...ఇటువంటి పరిస్థితిని గమనించిన... జై భీమ్ యువజన సంఘం సభ్యులు మీకు తోడుగా మేమున్నము అంటూ తెలియ జేస్తూ యువజన సంఘం సభ్యులు అందరూ ఆర్థిక తోడ్పాటు అందిస్తూ 15000/- రూపాయలు మరియు 25కేజీ లో బియ్యం స్వర్గీయ చారు నర్సయ్య గారి కుటుంబ సభ్యులకు అంద జేసి కుటుంబ సభ్యులకు దశధిన ఖర్మ ఖర్చు బారన్ని కొంత పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంతో గ్రామంలో ప్రజలు అందరూ యువజన సంఘం సభ్యులును అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ శ్రీ.చారు నర్సయ్య కుటుంబ సభ్యులతో జై భీమ్ యువజన సంఘం సభ్యులు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి, జూన్, 30 (ప్రజాజ్యోతి): మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన తన్నీరు గిరి తల్లి తన్నీరు లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు .ఇట్టి విషయాన్ని తెలుసుకున్న స్థానిక అంగిరేకుల పాండు తాజా మాజీ సర్పంచి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, మనో ధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఇట్టి క్రమంలో నూనె వెంకటయ్య, మారగోని శంకర్, గడ్డి శ్రీశైలం, గీతా హరిబాబు, దుబ్బ యాదయ్య, బోడ శంకర్, నల్లపు లక్ష్మీనారాయణ, తల్లోజు సాయి చారి, తదితరులు పాల్గొన్నారు.



# కంపనీలో గ్యాస్ లీక్... నలుగురికి తీవ్ర అస్వస్థత

## సంఘటన స్థలాని పరిశీలించిన ఎస్ఐ భాస్కర్ రెడ్డి




భూదాన్ పోచంపల్లి, జూన్ 30 (ప్రజాజ్యోతి): మున్సిపాలిటీలోని నారాయణగిరి సమీపంలో ఉన్న సాయి తేజ డ్రగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీలో గ్యాస్ లీక్ అయి నలుగురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మున్నలాల్,పరమేశ్వర్ మరియు దేవశారన్ అనే వ్యక్తులకి తీవ్ర అస్వస్థత కాగా మున్నాలాల్ అనే వ్యక్తికి ఊపిరి ఆడక పరిస్థితి విషమించడంతో సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది మెరుగైన వైద్యం కోసం వనస్థలిపురం లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది. ముగ్గురు పరిస్థితి పర్వాలేదు. కానీ ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన స్థలాని స్థానిక ఎస్ఐ భాస్కర్ రెడ్డి పరిశీలించారు.